నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 22 నవంబర్ 2024 | పేజీలు 8

## ఆలయ ఘటనపై డీఎస్పీ దర్యాప్తు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తాళ్లూరు గ్రామ సమీపాన ఉన్న శ్రీవారి పాదాలు వద్ద బుధవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని స్వామి వారి చిత్ర పటాలను తగుల బెట్టిన వ్యవహారంపై గురువారం కావలి డీఎస్పీ శ్రీధర్, రూరల్ సీఐ పాపారావు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కావలి డిఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ.. ఆలయ ఘటనపై దర్యాప్తు చేపట్టామని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- ఆధార్ కార్డులో బర్త్ డేట్స్ లేకపోవడంతో స్కూల్ అడ్మిషన్స్‌లో ఆటంకం
- విద్యార్థులకు అందే ప్రభుత్వ ప్రోత్సాహకాలకు దూరం
- ఒక్క ఇందుకూరుపేట మండలంలోనే 600కు పైగా బర్త్ సర్టిఫికెట్ లేని విద్యార్థులు
- సమస్య తీవ్రతపై శాసనసభలో ప్రస్తావన
- స్పెషల్ డ్రైవ్ ద్వారా 511 మంది గిరిజన బిడ్డల ఆధార్ కరెక్షన్స్, బర్త్ సర్టిఫికెట్స్ అందజేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



# గిరిజన బిడ్డల కళ్లల్లో.. ఆనందం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఒకరు, ఇద్దరు కాదు.. వందల సంఖ్యలో గిరిజన విద్యార్థినీ విద్యార్థులు తల్లితండ్రులతో కలిసి నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసానికి తరలివచ్చారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి పుష్పగుచ్ఛాలిచ్చారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు స్టడీ కిట్స్ అందచేసే కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట వెళ్లిన సందర్భంగా ఇందుకూరుపేట మండలంలో దాదాపు 600 మంది గిరిజన బాల బాలికలకు బర్త్ సర్టిఫికేట్స్, ఆధార్ కార్డులు లేని కారణంగా వాళ్ళు కొన్ని ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వద్ద వివరాలు ఆరా తీస్తే.. భారత పౌరులకు ఆధార్ కార్డులా విద్యార్థినీ విద్యార్థుల కోసం జాతీయ స్థాయిలో 'అపార్' అనే యూనిక్ ఐడి ప్రవేశపెట్టిందని లేకపోతే స్కూళ్లలో అడ్మిషన్ కూడా కష్టమని తెలిసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన 'అపార్' ఐడి లేకపోతే విద్యార్థులకు ప్రభుత్వం అందచేసే ప్రోత్సాహకాలు అందవని తెలిశాక మనసు కలచి వేసిందన్నారు. అసలే నిరక్షరాస్యత, పైగా స్థిర నివాసాలంటూ లేక కాలువ గట్ల మీద, రొయ్యల చెరువుల కాడ ఉంటూ జీవనం సాగించే వారిలో కొంత మందికి అసలు ఆధార్ కార్డులే లేవన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. కొందరికి ఆధార్ కార్డులున్నా బర్త్ డేట్స్ ఉండవన్నారు. ఈ సాంకేతిక సమస్యలు గిరి పుత్రుల చదువులకు ఆటంకంగా మారాయన్నారు. గిరిజన బిడ్డల సమస్య పరిష్కారినికై ఎమ్మెల్యే హోదాలో జిల్లా పరిషత్ సర్వసభ సమావేశాలు మొదలు, అసెంబ్లీ దాకా గిరిజన బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యను నాకు అవకాశం దొరికిన ప్రతి చోట ప్రస్తావించానన్నారు. గిరిజన బిడ్డల చదువులకు ఆటంకంగా మారిన ఆధార్ కార్డ్ అప్డేట్ సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించినట్లు ఆమె వెల్లడించారు. ఆధార్ అప్డేట్ సమస్యను స్పెషల్ కేస్‌గా పరిగణించి ప్రత్యేక ఆధార్ సెంటర్స్ ఏర్పాటు చేసే దిశగా ఆదేశాలిచ్చారన్నారు.

అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని తీసుకొని ఇందుకూరుపేట మండలంలో గ్రామాల వారీగా గిరిజన పిల్లల వివరాలు సేకరించి దాదాపు 500లకు పైగా పిల్లలకు సంబంధించిన ఆధార్ అప్‌డేట్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఇందుకూరుపేట మండలంలో వందలాది మంది గిరిజన బాల బాలికల చదువులకు సంబంధించి మార్గం సుగమం చేయడంలో సహాయ సహకారాలు అందించిన అధికారులు, నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందుకూరుపేట మండలంలో విజయవంతంగా పూర్తయిన గిరిజన పిల్లల ఆధార్ అప్‌డేట్స్ కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గంలో అన్ని మండలాలలో నిర్వహిస్తామన్నారు. తనకు ముందస్తు శభాకాంక్షలు అందజేసిన గిరిజన -మిగతా 2లో

ఉన్నత పాఠశాలల పనివేళలు మార్చాలనే ఆలోచన

## ఉప సంహరించుకోవాలి

**ఎమ్మెల్సీ పర్వత రెడ్డి వెల్లడి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉన్నత పాఠశాలల పని వేళలు మార్చాలనే ఉద్దేశాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం శాసన మండలిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళల పెంపులోని సమస్యలపై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆయన -మిగతా 2లో

## కోలహాలంగా మారిన ఆర్టీసీ ప్రాంగణం

- ఆర్టీసీ జోనల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి
- ప్రతి కార్మికుడికి న్యాయం చేస్తా
- ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కల్పించడమే ధ్యేయం
- జర్నలిస్టుకి మావంతుగా సహకారాలు అందిస్తా !
- గజమాలతో సన్మానం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వీఆర్సీ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, కార్యకర్తల ఊరేగింపుతో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి కోలాహలంగా ఆర్టీసీ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. నా విద్యార్థి దశ నుంచి నాయకుల్ని తయారు చేయడమే లక్ష్యంగా పని చేశానన్నారు. ప్రజలకు సేవ చేయడం, కార్యకర్తలకు అండగా ఉండడం, నిజాయితీగా ఉండడం ఇది మాకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఆర్టీసీలో ఉండే ఏ యూనియన్ కూడా కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఆర్టీసీలో ఉండే ఏ యూనియన్ కూడా అది నా కుటుంబం అని, ఆర్టీసీ కార్మికుల అందరితో కలిసి పని చేస్తానన్నారు. ప్రతి కార్మికుడికి న్యాయం చేస్తానని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కల్పించడమే తన ధ్యేయమన్నారు. జర్నలిస్టులకు తమవంతుగా సహాయక సహకారాలు అందిస్తామన్నారు. -మిగతా 2లో

# నిబంధనలు ఉల్లంఘించిన భవనం అంతస్తుకు తాళం





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ గోమతి నగర్ ప్రాంతంలో నాలుగు అంతస్తుల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం వారి నుంచి నిర్మాణ అనుమతులు పొంది, అంతకుమించి అదనంగా భవన నిర్మాణం జరిగినట్లు గుర్తించిన కమిషనర్ కార్పొరేషన్‌కు తనఖా ఉంచిన నాలు గవ అంతస్తును తాళం వేయడం జరిగింది. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కమిషనర్ ప్రత్యక్షంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోమతి నగర్ ప్రాంతంలో కమర్షియల్ భవనం నిర్మాణంలో భారీగా నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భవనానికి సంబంధించిన అసెస్మెంట్, ట్రేడ్ లైసెన్స్ ఇతర అనుమతులను కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ వైఓ నందన్, డీసీపీ పద్మజ, నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి సమద్, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డల కళ్ళల్లో ఆనందం



(మొదటి పేజీ తరువాయి)

పిల్లలు చదువులలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించా రు. బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కరక్షన్ల ద్వారా తమ బిడ్డల బడి బాటకు మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి గిరిజన విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచుకిషోర్ యాదవ్, జనసేన నాయకులు గుడి హరికుమార్‌రెడ్డి, ఇందుకూరుపేట మండల ఎంపీడీఓ నాగేంద్ర, మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా గంధ మహోత్సవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం కసుమూరు గ్రామం కొండమీద హజరత్ జిందాషా మదార్ దర్గా గంధ మహోత్సవానికి ప్రముఖ సినీ నటుడు తల్వార్ సుమన్ పాల్గొన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ గంధ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. దర్గా ఖాదీం సయ్యద్ షరీఫుద్దీన్ ఉర్ఫ్ సయ్యద్ షబ్బీర్ సుమన్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌కే. ఏ.రషీద్ రీషి కుమార్, మత పీఠాధిపతులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు

**అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం**

**జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నుండి జిల్లా వ్యాప్తంగా పోలీసులు చట్టవిరుద్ధ కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టి మత్తు పదార్థాల నిర్మూలనే ధ్యేయంగా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం రైల్వేస్టేషన్, బస్టాండ్ల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాలకు తావులేదని ఎట్టి పరిస్థితిలో కూడా ఉపేక్షించేది లేదని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి చట్టవిరుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలను అరికట్టాలంటే ప్రజల నుండి సహకారం ఎంతైనా అవసరమని.. ఏదైనా సమాచారం ఉంటే దగ్గర ఉన్న పోలీస్ వారికి లేదా డైల్ 112 లేదా వాట్సప్ నెంబర్ 8099999977కి సమాచారం అంంచాలని పోలీసులు కోరారు, సమాచారం అంంచిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## కోలహాలంగా మారిన ఆర్టీసీ ప్రాంగణం



(మొదటి పేజీ తరువాయి)

జర్నలిస్టులకు తమవంతుగా సహాయక సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాన్స్‌ఫోర్టు చైర్మన్ కొనకల్ల నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి, సురేందర్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, మిడతల రమేష్, భరత్ కుమార్ యాదవ్, కాకు విజయలక్ష్మి, మండల ఈశ్వరయ్య, ఎర్రబోలు రాజేష్, రూప్‌కుమార్ యాదవ్, గిరిధర్‌రెడ్డి, కరణం భాస్కర్, యశ్వంత్ సింగ్, జనసేన నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శుభాకాంక్షలు తెలిపిన రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు



ఆర్టీసీ నెల్లూరు రీజినల్ బోర్డ్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడు పముజుల సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రూరల్ మండలంలోని పలు అంశాలను చర్చించారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన ఆర్టీవో



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కోవూరుపల్లి జాతీయ రహదారిపై గురువారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. వాహనాల రికార్డులను పరిశీలించామని, వాహ నాలకు సరైన పత్రాలు ఉన్నాయా.. లేదా.. అని తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. వాహనాలు నడు పుతున్న వారు సరైన పత్రాలను వాహనదారుడు ప్రయాణ సమయంలో వాహనాలలో ఉంచు కోవాలని సూచించారు. సరైన పత్రాలు లేని పక్షంలో జరిమానా తప్పదని హెచ్చరించారు.

# ఉన్నత పాఠశాలల పనివేళలు మార్చాలనే ఆలోచన ఉప సంహరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలల పనివేళల మార్పుపై 10 రోజులలో సానుకూల నిర్ణయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఉన్నత పాఠశాలల పనివేళలను ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటలకు బదులుగా కొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెంచుతూ నిర్ణయించి, అమలుకు ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగిందని, పాఠశాలల పని వేళలు ఇలా మార్చాలంటే విద్యార్థుల మానసిక స్థితి, అలానే సాయంత్రం 5 గంటలపైన సరైన రవాణా సౌకర్యం గురించి, బాలికలకు భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం గురించి, మహిళా ఉపాధ్యాయుల సమస్యల గురించి, ప్రధానంగా విద్యార్థి తరగతి గదిలో ఎంత సమయం శ్రద్ధగా అభ్యసన జరిపే అవకాశం ఉందన్న అంశాలను పరిశీలించాల్సి ఉంటుందన్నారు. దీనిపై విద్యావేత్తలు, మానసిక వేత్తలు, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలతో పాటు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న పని గంటలను పరిశీలించిన తరువాత మనం తీసుకున్న నిర్ణయం అంటే పాఠశాలల పనివేళలు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు అన్నది గ్రౌండ్ లెవెల్‌లో చాలా సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని, కావున ప్రస్తుతం అమలవుతున్న పని వేళలను మార్చకుండా యథాతథంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికంటే ముందుగా మేనిఫెస్టోలో తెలియజేసిన కనీసం 25 శాతం ఐఆర్, పీఎఫ్, ఏపీ జీఎల్ఐ, సరెండర్ లీవు బకాయిలు, డీఏ అరియర్స్, పీఆర్సీ అరియ ర్స్‌లను వెంటనే విడుదల చేసి ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నాటితో ముగిసాయి. ఈ సందర్భంగా ఏఎస్పేట గ్రంథాలయ శాఖ లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఏపీ మోడల్ హై స్కూల్ కాలేజీ నందు ప్రత్యేక సమావేశాన్ని ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హుస్సేన్ పీరా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గత వారం రోజుల నుండి జరిగిన వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన వకృత్వం దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. ఈ మేరకు పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో సభ్యులుగా చేరి పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. గ్రంథాలయంలోని నీతి కథలు జనరల్ నాలెడ్జ్ జీవిత చరిత్రలు చదవడం ద్వారా ఉన్నత వ్యక్తిత్వం కలిగి మంచి పౌరులుగా ఉన్నత స్థాయికి చేరవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాణేల సేకరణకర్త ఎండి వాయిజ్ మోడల్ హై స్కూల్ లైబ్రరీ ఇన్‌చార్జ్ వేణు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీలోని మెరైన్ బయోలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సముద్ర జీవ వ్యవస్థల పరిరక్షణ, శాశ్వత మత్స్యకర్షణ ప్రాథమిక అవసరాలు ఈ అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంతేకాక సముద్రంలో చేపలను గుర్తించడానికి రిమోట్ సెన్సింగ్ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. రిమోట్ సెన్సింగ్ ఉపయోగించడం వలన మత్స్యకారులు చేపలను తక్కువ సమయంలో సులభంగా గుర్తించడానికి ఎక్కువ సముద్ర ఉత్పత్తులను పొందవచ్చని తెలియజేశారు. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత ఉష్ణోగ్రతలలో మార్పుల పైన పరిశోధనలు కొనసాగించాలని సూచించారు. అనంతరం విశిష్ట అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. మెరైన్ బయోలజీ విభాగం పరిశోధన, శిక్షణ కార్యక్రమాల ద్వారా మత్స్యకారుల జీవితాలను మెరుగుపరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది" అని వివరించారు. గౌరవ అతిథిగా డాక్టర్ శ్రీనివాస్, సీనియర్ శాస్త్రవేత్త, అవంతి ఫీడ్స్, పాల్గొని "మత్స్య పరిశ్రమలో ఆధునిక సాంకేతికత వినియోగం, సముద్ర వనరుల సమర్థ వినియోగం గురించి వివరించారు. కార్యక్రమంలో క్విజ్, వ్యాసరచన, సెమినార్ పోటీలు నిర్వహించబడగా, గెలుపొందిన విద్యార్థులకు ఉపకులపతి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, విభాగ అధిపతి డాక్టర్ హనుమారెడ్డి, డాక్టర్ సిహెచ్ వెంకట్రాయులు, డాక్టర్ ఎస్ బి.సాయినాథ్, విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టూ టౌన్ సీఐని కలిసిన టీఎన్‌ఎస్‌ఎఫ్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రెండో పట్టణ పోలీస్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన గిరిబాబును టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల శివకుమార్ టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంటు సెక్రెటరీ బృందంతో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. కావలి రెండో పట్టణ స్టేషన్ పరిధిలో, గంజాయి మత్తులో యువత చెడు మార్గంలో నడుస్తున్నారని మాఫియాను అరికట్టాలని వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ మీద ఉందని వారు తెలిపారు. మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు మొగిలి విజ్రయా, జేష్ టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రాథమికస్థాయి నుంచే విద్యలో రాణిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, చదువుకు మించిన ఆస్తి లేదని ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ పేర్కొన్నారు. ఈనెల 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రిగా ఉంటూ దేశంలో ప్రతి పౌరుడికి విద్యనం. దించేందుకు కృషి చేశాడన్నారు. గాంధీ, నెహ్రూలాంటి వారితో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే మౌలానా ఆశయాలను నెరవేర్చిన వారమవుతామన్నారు. ఈ కార్య క్రమంలో వైద్యులు అఖిల్, హీనా, ప్రధానోపాధ్యాయుడు నాయబ్, ఎస్ఎంసీ చైర్మన్ కవిత, ఆవాజ్ కమిటీ నాయకులు షేక్ నాయబ్, ఎస్ఎం బాషా, రంతుల్లా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ హరిహరాదుల సేవా సమితి ఆధ్వర్యంలో..

# రక్తదాన శిబిరం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలో గురువారం శ్రీహరి హరాదుల సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 40 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. నోవా బ్లడ్ సెంటర్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు జరిపారు. అదేవిధంగా ఫౌండేషన్ల నిర్వాహకులు హాజరయ్యారు. మండల అధికార పార్టీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్, పంచాయతీ కార్యదర్శి రావుల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు విచ్చేసినారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడారు. కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జలదంకిలో గ్యాస్ సిలిండర్ లీక్‌తో మంటలు..



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకిలో ఓ హోటల్లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో చుట్టుపక్కల స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే చుట్టుపక్కల వారు చేరుకొని మంటలను అదుపు చేశారు. గురువారం మధ్యాహ్నం వంట చేసేందుకు గ్యాస్ స్టవ్ వెలిగించగా గ్యాస్ లీక్ అయి ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. స్థానికుల సాయంతో నీరు, గోతం పట్టలు, ఇసుకతోమంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా పదినిమిషాల పాటు ప్రయోజనం లేకపోయింది. ఈ విషయం గమనించిన చుట్టుపక్కల దుకాణదారులు భయభ్రాంతులకు గురై దూరంగా వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న ఓ గ్యాసు ఏజెన్సీ నిర్వాహకుడు ధైర్యంగా ముందుకు వెళ్లి ప్రమాద స్థలాన్ని పరిశీలించి గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్‌ను ఆఫ్ చేసి లీకైన సిలిండర్‌ను బయట వేయడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని గమనించిన చుట్టుప్రక్కల వారు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన భండగరాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాలు విజ్ఞాన ఘని అని మేకపాటి రాజమోహన్రెడ్డి ప్రభుత్వ డిగ్రీ, అల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు నారాయణస్వామి, కిరన్ పేర్కొన్నారు. గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక గ్రంథాలయం, డిగ్రీ కళాశాలలో ముగింపు కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచను వకృత్వ పోటీల్లో విజేతైన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు సునీలోక సీమార్, వెంకటేష్ వైస్ ప్రిన్సిపాల్ ఏ.నరసింహులు, విశ్రాంత గ్రంథాలయాధికారి పజులుల్లా, ఆధ్యాపకులు సోమశేఖర్, కేసీ విక్రమ్, అన్వర్, వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు అత్యంత అనర్ధదాయకం : సీడీపీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బాల్యవివాహాలు అత్యంత అనర్ధదాయకమని ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓ పి.సునీలత పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కిషోరవికాసం కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల అవగాహనా సదస్సును సూపర్‌వైజర్ నారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.సుప్రజ నిర్వహించగా సీడీపీఓ సునీలత హాజరయ్యారు. స్త్రీ,శిశుసంక్షేమ సాధికారితశాఖ జిల్లా ప్రాజెక్ట్‌డైరెక్టర్ బి.హేనా సుజన్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికల విద్యావిధానం, బాలికల ఆరోగ్యం, రుతుస్రావంపై అవగాహన, హ్యూమన్ ట్రాకింగ్‌పై జాగ్రత్తలు, న్యూట్రిషన్‌ఫుడ్, చట్టాల గురించి అవగాహన, బాల్యవివాహాలు, యోగ, బాలికలు సాయం ఉపాధి గురించి యోచించడం అనే 9అంశాలపట్ల బాలికలు అవగాహన కలిగి ఉండాలని సీడీపీఓ సునీలత పేర్కొన్నారు. బాల్య వివాహాలు అత్యంత అనర్ధాలకు దారితీస్తుందని, మహిళలు 18 సంవత్సరాల వయసు దాటిన తరువాత, పురుషులు 21సంవత్సరాలు దాటిన తరువాత మాత్రమే వివాహాలు చేసుకోవాలన్నారు. బాల్యవివాహాల వలన ఆరోగ్యపరమైన, జన్యుసంబంధమైన, శారీరకపరమైన సమస్యలు ఉత్పన్నమవుతాయని, ఈ అంశాలపట్ల అందరూ అవగాహన పెంపొందించుకోవాలని, బాల్య వివాహాలను అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సునీలత పేర్కొన్నారు. ఈ అంశాలపట్ల బాలికలు తగిన అవగాహన పెంపొందించుకుంటే ఆరోగ్యవంతంగా, సురక్షితంగా ఉండగలరని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.సుప్రజ, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సన్నాహాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ పరిధిలో నేర నిర్మూలన చర్యల్లో భాగంగా అవసరమైనచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం నేడు పట్టణంలో పలు ప్రాంతాలను ఆత్మకూరు సీఐ గంగాధర్, స్థానిక ఎస్ఐ జిలాని, సీసీ కెమెరాల టెక్నీషియన్ మన్సూర్‌తో కలిసి పరిశీలించారు. నెల్లూరుపాలెం సెంటర్ నుండి ఆత్మకూరు పట్టణ ప్రధాన బజార్, సత్రం సెంటర్ వరకు మొత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ గంగాధర్ మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ సూచనలతో పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని గతంలో ఏర్పాటు చేసిన వాటిలో పనిచేయని సీసీ కెమెరాలను మరమ్మతులు చేసి మరియు కొన్ని కొత్త సిసి కెమెరాలు ఏర్పాటు చేసి మొత్తం కెమెరాలు పనిచేసే విధంగా సిద్ధం చేస్తున్నామని సీఐ తెలిపారు. పట్టణంలోకి వచ్చే వ్యక్తులు పోయే వ్యక్తులు కనిపించే విధంగా ఈ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని దీంతో ఆత్మకూరు పట్టణం మొత్తం సీసీ కెమెరాల నిఘా నీడన ఉంటుందని దీంతో పట్టణంలో ఎటువంటి నేర కార్యక్రమాలు జరిగిన వాస్తవ పరిస్థితి తెలుసుకునేందుకు ఈ సీసీ కెమెరా వ్యవస్థ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రధాన వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు పట్టణ ఆర్యవైశ్య అసోసియేషన్ తరపున 50వేల రూపాయలు అందించారని వారి సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ వాటిని కెమెరాల ఏర్పాటుకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఐదు రోజులలో ఆత్మకూరు పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామని అన్నారు.

# ముగిసిన 57వ గ్రంథాలయ వారోత్సవాలు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి గ్రంథాలయాలనికి వెళ్ళడం అలవాటు చేసుకోవాలని ఎస్ఐ లతీపున్నీసా తెలిపారు. ఈ సందర్భంగా వారు జలదంకి మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 57వ అంతర్జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. జలదంకి మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 57వ అంతర్జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లతీపునిస్సా పాల్గొని మాట్లాడుతూ.. మేము చదువుకున్న సమయంలో ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లే చదువుకునేవారుమని ఆమె తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా గ్రంథాలయానికి వెళ్లి చదువుకొని జ్ఞానాన్ని పెంచుకోవాలని ఆమె అన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు విజయలక్ష్మి, సామాజిక



కార్యకర్త మాలకొండ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇమాన్యుల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నక్రాక రిజర్వాయర్‌ను పరిశీలించిన సోమశిల ఈఈ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలోని చిన్నక్రాక రిజర్వాయర్ కాలువను సోమశిల ఈఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు టీడీపీ మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి తో కలిసి గురువారం పరిశీలించారు. ఔట్పాల్ నుంచి కాలువ పరిస్థితులను గమనించి పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అప్పారావు సంఘం దగ్గర ప్రజలు కాలువ దాటేందుకు ఫుట్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్‌రెడ్డి కోరగా సంబంధిత అధికారులకు ఎస్టిమేషన్ తయారు చేయమని చెప్పారు. సౌత్ వాల్ వరకు పరిశీలించి అన్ని మేజర్ల వరకు నీరు చేరుతుందా లేదా అని చూశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి రైతు విభాగ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, బ్రాహ్మణక్రాక టీడీపీ నాయకులు ఒంటేరు జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సన్నపు రెడ్డిని సత్కరించిన ముడమాల రమేష్ రెడ్డి



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని గురువారం పదవీ బాధ్యతలు చేపడుతున్న అభినందన కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు ముడమాల రమేష్ రెడ్డి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ముడమాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడి పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు భారతీయ జనతా పార్టీలో సమయం వచ్చినప్పుడు గుర్తింపు లభిస్తుంది అనడానికి ఇది ఒక నిదర్శనం తెలిపారు. సురేష్ రెడ్డి మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురందరేశ్వరి నాయకత్వానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి మంచి పేరు తీసుకుని వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్గానిక్ వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆర్గానిక్ (ప్రకృతిసేద్యం) వ్యవసాయం ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని రాష్ట్ర, జిల్లా ఆర్గానిక్‌వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. వారు ఆత్మకూరు మండలం టి.ముస్తాపురంలో గురువారం పర్యటించారు. ప్రకృతిసేద్యం ద్వారా సాగులో ఉన్న పంటలను వారు పరిశీలించి రైతులందరికీ అవగాహన కల్పించారు. ప్రకృతిసేద్యం ద్వారా తక్కువ వ్యయంతో ఆరోగ్యకరంగా ఉండే పంటలు పండించగలరని, అందరూ ఈ వ్యవసాయానికి అలవాటు చేసుకోవాలని వారు కోరారు. గ్రామంలో 27రకాల పంటలు సాగులో ఉండగా అధికారులు రైతులనడిగి వివరాలు, సాగువిధానం, రాబడి, దిగుబడి తదితరాల గురించి తెలుసుకోవడంతోపాటు వారికి పలు సూచనలు చేశారు. ఆత్మకూరు ప్రాంత ప్రకృతిసేద్య మెంటార్ ఎం.సుబ్బమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్షేత్రపరిశీలనలో జిల్లా డీపీఎం మాలకొండయ్య, విజయవాడ జెండర్ జమునా, హెచ్‌ఆర్ఎన్ఎఫ్ శ్రీనివాసతేజ, మెంటర్స్, ఎఫ్ఎస్‌లు, ఎల్1, ఎల్2లు, ఐసిడిఆర్‌పిలు, డిఎంఎంటిలు, ఐబిఐసిఆర్‌పిలు, రైతులు నరశింహులునాయుడు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## 24న బ్రాహ్మణ వనసమారాధన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లా బ్రాహ్మణసేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో ఈనెల 24న నెల్లూరులోని కొండాయపాలెంగేట్ సుజాతమ్మ కాలనీ సమీపంలోని అష్టలక్ష్మి ఆలయం. శ్రీకృష్ణయోగమందిరాల్లో కార్తీక రామోధక మహా రుద్రాభిషేకం 516 మంది బ్రాహ్మణ దంపతులచే వన సమారాధన, సత్యనారాయణ వ్రతం జరుగుతుందని, ఉదయాద్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఎస్వీఎస్ ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయగిరి ప్రాంతంలోని బ్రాహ్మణ సోదరులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మంత్రిని కలిసిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** అసెంబ్లీ సమావేశాల జరుగుతున్న సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సెక్రటేరియట్లో రవాణా, క్రీడా, యువజన, శాఖ మంత్రి మదనపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఎమ్మెల్యే కోరారు. అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కరపత్రాలు విడుదల



**నెల్లూరు/నవాపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవనం నందు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి అధ్యక్షులు గుడ్లదొన వాసుదేవరావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్తీకమాసం మహా రుద్రాభిషేకం, బ్రాహ్మణ వన సమారాధన సామూహిక, సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి స్థానిక అష్టలక్ష్మి దేవస్థానం శ్రీకృష్ణ యోగమందిరం కొండాయపాలెం గేట్ సుజాతమ్మ కాలనీ దర్గామిట్ట నెల్లూరు నందు కార్తీక దామోదర మహా రుద్రాభిషేకం 516మంది బ్రాహ్మణ దంపతులచే సామూహిక రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం, బ్రాహ్మణ వన సమారాధన జరుగుతుందని అధ్యక్షులు, గుడ్లదొన వాసుదేవరావు కార్యదర్శి ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్ పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ దంపతులకు మండపారాధన వస్త్రం అన్నవరం స్వామివారి రూపు, స్వామివారి ప్రసాదం, అక్షతలు సంఘం వారు సమకూర్చగలరు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా విభాగ కార్యవర్గ సభ్యులు, జిల్లా అర్చక సమాఖ్య కార్యవర్గ సభ్యులు, జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యులు, జిల్లా అర్చక పురోహిత కార్యవర్గ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు, జిల్లాలో ఉన్న యావన్మంది బ్రాహ్మణ బంధువులు పై కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నారు. శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొను దంపతులు సాంప్రదాయ దుస్తులతో పూజకు విడి పుష్పములు, పంచ పాత్ర, ఉద్ధరిణి, హరివేణం, కలిశము చెంబు తెచ్చుకోవలెను. వ్రతంలో పాల్గొను దంపతులకు ఎలాంటి రుసుము లేదని తెలియజేశారు. పూజా సామాగ్రి సంఘం వారు సమకూర్చేదరు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వాసుదేవరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు కేవెల్ నారాయణ, కోశాధికారి దుద్దుకూరు రమేష్, మహిళ ప్రెసిడెంట్ నాగలక్ష్మి, ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్ ప్రధాన కార్యదర్శి, సెక్రెటరీ సురభి, ఉమాదేవి, ప్రతిభారాణి, మహిళా అధ్యక్షురాలు ఐ.జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సన్నపు రెడ్డికి అఖిల భారత పద్మశాలి సంఘం నాయకులు సత్కారం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నందం అశ్వర్థామ, అఖిలభారత కేంద్ర కమిటీ సభ్యులు రామనాథ రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమా గోపాల్, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు జొన్నదులు వేణుగోపాలయ్య, జిల్లా కార్యదర్శి మార్కాపురం లక్ష్మీనారాయణ, జిల్లా చింత గింజల సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కా సుధాకర్, అల్లూరు పద్మశాలి సంఘ సభ్యులు అవ్వరు రామచంద్రయ్య, మేడ మాధవ్, కవర్తపు ప్రసాద్, కోవూరు నియోజకవర్గ పద్మశాలి సంఘ సభ్యులు చింతలపూడి పెంచలయ్య, చొప్ప మురళి, గుత్తికొండ వెంకయ్య, కొప్పర్తి హరినాథ్, మునగపాటి రమేష్, గుత్తికొండ శ్రీనివాసులు, వింజమూరు వెంకటేశ్వర్లు, పాల అశోక్, ఏవర్స్ ఫెడరేషన్ కెవి శేషయ్య నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. సురేష్‌రెడ్డి ఆర్టీసీ జోనల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం చేనేతలకు ఎంతో సంతోషం ఉందని, మరెన్నో ఉన్నత పదవులు సురేష్ రెడ్డి చేపట్టాలని వారికి తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ ఆయన వెంట నడుస్తామని బాలాజీ తెలిపారు.

**జగనన్న ఇళ్ల స్థలాల కుంభకోణాలలో..**

# మాజీ ఎమ్మెల్యేపై సీబీ సీఐడీ విచారణ చేపట్టాలి

**కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గత వైసిపి ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ నివసించడానికి గృహాలను వైసీపీ ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన ప్రణాళికను రూపొందించి జగనన్న ఇల్లు అనే పేరుతో అర్హులైన పేదలందరికీ ఇచ్చేందుకు పథకాన్ని రూపొందించారు. జగనన్న కాలనీల పేరుతో సేకరించిన 190 ఎకరాల భూ కుంభకోణంపై సీబీ సీఐడీ దర్యాప్తు చేపట్టాలని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 24 మధ్యకాలంలో కావలి నియోజకవర్గం విద్వాంసక నియోజకవర్గం తెలిపారు జగనన్న కాలనీలు ఏర్పాటు చేయదలచిన ప్రాంతంలో కావలి ఎమ్మెల్యే ముందస్తుగా పొలం కేవలం 13 లక్షల రూపాయలకి ఎకరా కొనుగోలు చేసి తన డ్రైవర్లు ఇంట్లో పనిచేస్తున్న వారి పేరు మీద రిజిస్టర్ చేయించడం జరిగిందని, తెలిపారు మాజీ ఎమ్మెల్యే సతీమణి ఆమె కుమార్తె బ్యాంక్ డబ్బులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఇన్‌సైడ్ ట్రేడింగ్ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి 13లక్షలకు కొనుగోలు చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వానికి మాత్రం ఎకరా 50లక్షలకు అమ్మడం జరిగింది. ఈ విషయంపై ఎంతమంది అధికారులు ఒప్పుకో పోయినప్పటికీ వారిని ఏదో ఒక రకంగా బలవంతంగా లొంగ తీసుకొని ఈ పొలాన్ని ఎకరా 50లక్షలకు ప్రభుత్వానికి అమ్మడం జరిగిందని తెలిపారు. మొత్తం 879మంది లబ్ధిదారులు ఉండగా కేవలం 1560 మాత్రమే కట్టడాలు జరిగిందని, మిగిలిన ఇళ్ళు ఇంకా పూర్తి చేయలేదని వారు తెలిపారు. ఆ ఇళ్లలో కేవలం 15 మంది మాత్రమే చేరడం జరిగిందని ఈ విషయంలో భారీ అవినీతి జరిగిందని, ఈ వ్యవహారంపై సీబీ సీఐడీ విచారణ జరిపించాలని కోరారు. అలాగే ఇది కొండ ప్రాంతమని 11 అడుగుల ఎత్తు మేరకు ఉన్న ఈ ప్రాంతాన్ని చదును చేసి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించి దాని ద్వారా సొమ్ము చేసుకోవడం కూడా జరిగిందని తెలిపారు. సమగ్ర విచారణ పట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని మర్రిపాడు గ్రంథాలయంలో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పలు పాఠశాలలోని విద్యార్థులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఆరికట్ల జనార్దన్ నాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఎస్సార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని ఆరవ తరగతి అభ్యసిస్తున్న ఎస్కే మదీహ మొదటి, కె.శాన్విక ద్వితీయ, 8వ తరగతి అభ్యసిస్తున్న ఎస్డి ఉమన్ గని ద్వితీయ, పి.నిరీక్ష తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు. వీరి ఇరువురిని గ్రంథాలయ అధికారి నారాయణ అభినందించి విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి తగు మెలకువలతో కూడిన విద్యను బోధిస్తూ వారిని సరైన మార్గంలో నడిపిస్తున్న ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

# తుంపర సేద్యం పరికరాలు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల పరిధిలోని మర్రిపాడు, అల్లంపాడు గ్రామాల్లోని రైతులకు 90శాతం రాయితీతో, 55శాతం రాయితీతో తుంపర్ల సేద్య పరికరాలను సుధాకర్ పీవీసీ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డ్రిప్పు పరికరాలను ఆత్మకూరు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఏపీఎంఐపీ, పీడీ, బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ఆరికట్ల జనార్దన్ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శాఖమూరి నారాయణ, ఆత్మకూరు హెచ్ఓ రాజశేఖర్, వ్యవసాయ అధికారి రామ్మోహన్ డ్రిప్పు పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసి రాయితీతో డ్రిప్పు పరికరాలు అందించడం అభినందనీయం అన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రైతులకు అన్ని రంగాల్లో కంకణం కట్టుకున్న అన్నారు. ప్రస్తుతం సీజనల్ రైతులకు సరిపడా ఎరువులు కూడా కొరత లేకుండా చూడాలని ఇటీవల అధికారులకు మంత్రి తెలిపారని ఆయన పేర్కొన్నారు. రైతు కుటుంబంలో జన్మించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రైతుల పక్షపాతి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ రుక్మిణి, లహరి, పవన్ కళ్యాణ్, ఎఫ్‌సీఓ ఉపేంద్ర రైతులు పాల్గొన్నారు.

# సన్నపు రెడ్డిని కలిసిన పట్టాభి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని గురువారం తన ఛాంబర్‌లో ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సప్లయిస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఏపీఎస్‌ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం కార్యక్రమం సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాల్యవివాహాలపట్ల అవగాహన పెంపొందించుకోవాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బాల్యవివాహాలపట్ల అందరూ తగిన అవగాహన పెంపొందించుకోవాలని ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓ పి.సునీలత కోరారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో కిషోరవికాసం కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన అవగాహనా సదస్సులో అతిధిగా పాల్గొన్న సీడీపీఓ సునీలత ప్రసంగించారు. బాల్య వివాహాలవలన అనేక ఇబ్బందులు, అసౌకర్యాలు, నష్టాలు ఉంటాయని, 18సంవత్సరాల లోపు మహిళలు, 21 సంవత్సరాలలోపు పురుషులు వివాహాలు చేసుకోరాదని ఆమె పేర్కొన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. అందరి ఆరోగ్యం దృష్ట్యా బాల్యవివామాలను ప్రభుత్వం నిరోధించిందని, అందువలన విద్యార్థినిలు, కిశోర బాలికలు తగిన అవగాహనతో బాల్యవివాలను నిరోధించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా బాల్యవివాహాల నిరోధానికి కృషిచేయాలని, సహకరించాలని సునీలత కోరారు. తగిన అవగాహనతో ఆరోగ్యం, రక్షణ, బాల్యవివాహాలు తదితరాలపట్ల జాగ్రత్తగా ఉండగలరని సూపర్‌వైజర్ నారాయణమ్మ పేర్కొన్నారు. బాల్యవివాహాల వలన అనర్ధాలు గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ, ఏఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్త మస్తానమ్మ, మహిళలు, కిశోరబాలికలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మర్రిపాడు వైద్యాధికారి గోపీనాథ్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపీనాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం మండలంలో విష జ్వరాలు ఉన్నాయని దోమల వల్ల వచ్చే విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి వారి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. దోమ కాటు వల్ల వచ్చే మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు మండలంలో అధికంగా ఉన్నాయని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని దోమ కాటుల బారిన పడకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన తాగునీరు, తాగిన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల డిసెంబర్ వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పోలీస్ సర్కిల్ పరిధిలో ఎవరైనా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సీఐ జి.గంగాధర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపుల నిర్మూలనకు ఆదేశాలు ఇవ్వడంతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై తీవ్ర చర్యలు ఉంటాయని తెలిపారు. ఆత్మకూరు సర్కిల్ పరిధిలో బెల్టు షాపుల నిర్మూలనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని వారి పరిశీలనలో బెల్టు షాపులు పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆత్మకూరు సర్కిల్ కార్యాలయంలో స్థానిక ఎస్సై జిలానితో కలిసి ఆత్మకూరు సీఐ గంగాధర్ ఈ విషయాన్ని తెలిపారు. బెల్ట్ షాపులపై ఇప్పటికే పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించి మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని వాటి నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. పూర్తిస్థాయిలో బెల్టుషాపుల నిర్మూలనకు త్వరలో ఎక్స్చేంజ్ శాఖ, పోలీస్ శాఖ జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తామని సీఐ తెలిపారు.

# మల్లూరులో ట్రై సైకిళ్లు పంపిణీ

### ఎమ్మెల్యే సోమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వైనం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం అధికార పార్టీ నాయకులు నీలం మల్లికార్జున యాదవ్ వృద్ధులు, వికలాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ట్రస్ట్ వారు వీటిని సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం గురించి గ్రామ కమిటీ అధ్యక్షుడు నీళ్ల రాంబాబు మాట్లాడినారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శంకర్, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, మత్స్యకర కమిటీ విభాగం అధ్యక్షులు ఏడుకొండలు, శీను, చలపతి, శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పల్లాల శ్రీనివాసులు



**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ ఎస్సీ, ఎస్టీల కార్మికుల సమస్యల గురించి నేడు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు. పరిశుభ్రత లక్ష్యంగా ఎండనకా, వాననక నిత్యం కష్టపడుతున్న కార్మికులకు అండగా నిలవాలని అలాగే వారికి వృత్తిరీత్యా రావలసిన సదుపాయాలను కలిగించాలని మేయర్ స్రవంతి జయవర్ధన్‌ని ఈ సందర్భంగా పల్లాల శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ కాకులూరి సీనయ్య, దళిత సీనియర్ నాయకులు గాలి మోష, సీనియర్ నాయకులు అబ్రహం, మైనార్టీ సీనియర్ నాయకులు రియాజ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దబ్బీపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్పేట మండలంలోని పెద్దబ్బీపురం గుడిపాడు గ్రామాలలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో ఏఓ టి.రజని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరిసాగులో ఎరువుల యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ పద్ధతులు సేంద్రీయ జీవన ఎరువుల ఉపయోగములు కాలిబాటల ఆవశ్యకత కలుపు యాజమాన్యం తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దబ్బీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి ఏఈఓ చిరంజీవి వీఏఏలు బి.ప్రసాద్ మంజుల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తహాసీల్దార్‌కు సత్కారం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ఇటీవల తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మస్తాన్‌ని గురువారం మాజీ ఏఎంసీ చైర్మన్ గోతం వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసారు. తహసిల్దార్ మస్తాన్‌ని శాలువా కప్పి సత్కరించారు. పలు రెవిన్యూ సమస్యలపై చర్చించారు.

## ఎక్సైజ్ పోలీసుల దాడులు

- వ్యక్తి అరెస్ట్.. 10మద్యం సీసాలు స్వాధీనం



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని సంతపేట వైయస్సార్ మార్కెట్ వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. షేక్ నజీర్ బాషని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 10 మద్యం సేసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఒకటో పట్టణ ఎస్ఐ మురళీకృష్ణ తెలిపారు. బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ఫిరోజ్ ఖాన్, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించినట్లు ఎస్ఐ తెలిపారు.

## క్రీడామంతికి బిజెపి నేతల స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేకి బిజెపి నేతలు ఘన స్వాగతం పలికారు. తిరుపతి పర్యటనలో భాగంగా గురువారం తాజ్ హెూటల్‌కు చేరుకున్న కేంద్రమంత్రికి బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు. బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, మల్లారపు రవిప్రసాద్, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి, పాటి బండ మురళి, జనార్దన్ రెడ్డి సత్కరించిన వారిలో ఉన్నారు.

## కాణిపాకం వరసిద్దుని సేవలో ప్రధాన ఆలయ పునఃనిర్మాణ దాతలు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని బుధవారం ఉదయం కాణిపాకం ప్రధాన ఆలయ పున:నిర్మాణ దాతలు వెండి వాకిలి, బంగారు వాకిలి, నిర్మాణ దాతలు ఐకా రవి, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ తదితరులు, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి ఆలయ అధికార్లుఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం వారికి స్వామిదర్శన ఏర్పాటుచేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను శేషవస్త్రాలు, చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటనారాయణ, సూపరింటెండెంట్ కోదండపాణి, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, ఆలయ ఇన్‌స్పెర్లు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి అయ్యన్నపాత్రుడుని మాజీ ఎమ్మెల్యే ఆర్ గాంధీ గురువారం కలిశారు. విజయవాడలోని వెలగపూడిలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కలిసి అభినందించారు.

## భర్త ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు



**గూడూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని వెందోడు గ్రామానికి చెందిన యనమల వెంకటేశ్వర్లు రెండు రోజులుగా కనిపించడం లేదని భార్య గురువారం గూడూరు రూరల్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. సోమవారం ఉదయం ఇంటి నుండి వెళ్లిన భర్త ఇంటికి తిరిగి రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అన్ని చోట్ల వెతికి తమ బంధువులు ఇళ్లకి వెళ్ళాడేమో అని విచారించామన్నారు. భార్య యనమల వెంకట రమణమ్మ ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సిమెంట్ రోడ్లు వేశారు... కాలువలు మరిచారు..!



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని చదల పంచాయతీ చెర్లోపల్లి గ్రామం నందు వీధుల్లో సిమెంట్ రోడ్లు వేశారు డ్రైనేజ్ కాలు తీయడం మరిచారు మురికి నీరు అంతా రోడ్లపై ప్రవహిస్తుంది ఊరు అపరిశుభ్రంగా తయారవుతున్నదిఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెర్లోపల్లి గ్రామంలో డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బోయకొండ బాధితులకు న్యాయం చేయాలి

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారస్తులకు అన్యాయం చేసిన వారికి న్యాయం చేయాలని గురువారం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం బాధితులు కమిటీ సమావేశంలో సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, మండల సిఐటియు అధ్యక్షులు డాక్టర్ చంద్ర లు మాట్లాడుతూ 2019లో అక్రమంగా దౌర్జన్యంగా షాపులు ఇల్లు తొలగించిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భక్తులకు గత 50 సంవత్సరాలుగా అనేక సేవలు అందిస్తున్న చిరువ్యాపారస్తులను అక్రమంగా తొలగించి వారికి అన్యాయం చేయడం ఏమిటని ప్రశ్నించారు.ప్రత్యామ్నాయం కల్పిస్తామని చెప్పి ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు.రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎవరు భూమి ఎంత వుందో తేల్చకుండా బాధితులకు అన్యాయం చేయడందుర్మార్గం అన్నారు. 30 సంవత్సరాలుగా అక్కడే నివాసం ఉంటున్న వారికి కరెంటు, ఇంటి పనులు అన్ని ఉన్నాయని అలాంటి వారికి హక్కులు లేవని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. దేవస్థానం అధికారులు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బోయకొండ బాధితుల కమిటీ నాయకులు పద్మ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా సుబ్బారావు నియామకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య సిహెచ్ డివి సుబ్బారావు వైస్ ప్రిన్సిపల్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం విసి ఛాంబర్ లో ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలకు వైస్ ప్రిన్సిపల్‌గా నియమించిన అధికారులకు సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# అనుబంధాలను గూర్చి మాట్లాడే అర్హత జగన్ మోహన్ రెడ్డికి ఉందా

**- జిల్లా టీడీపి నాయకులు**




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కుటుంబ అనుబంధాలు, ఆత్మీయతల గూర్చి మాట్లాడే అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఉందా అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధులు సురేంద్ర కుమార్ వెంకటీల, సప్తగిరి ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నగరం లోని స్థానిక జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు అసత్యాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లిదండ్రులు వారి అనుబంధం గూర్చి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలస్ నుండి రికార్డింగ్ లైవ్ ద్వారా మీడియా లో తన చెల్లిని, తల్లిని తన కుటుంబ సభ్యుల గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని, చంద్రబాబుకు కూడా కుటుంబం ఉన్నదని చంద్రబాబు నాయుడు ఆయన తల్లిదండ్రుల ను ప్రజలకు ఏనాడైనా పరిచయం చేశారా, మూడు పూటల అన్నం పెట్టారా అని మతి భ్రమించి మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి పై సుమోటోగా పోలీస్ కేసు నమోదు చేసి మెంటల్ హాస్పిటల్ కు తరలించి అతని యొక్క మానసిక స్థితి పైన వైద్య పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. చంద్ర బాబు నాయుడు తల్లిదండ్రులు గౌరవప్రదమైన వ్యవసాయ కుంభానికి చెందినవారని, వ్యవసాయం చేసుకొని జీవనం సాగించిన కుటుంబం అదే విధంగా అన్నా చెల్లెలు అనుబంధాలతో సంక్రాంతి సందడిగా ప్రతి సంవత్సరం తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా తన సొంత ఊరు అయిన నారావారిపల్లెలో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా ఆప్యాయత అనురాగాలను పంచుకొనే ఆదర్శ కుటుంబానికి చెందినవారు చంద్రబాబునాయుడన్నారు. ఇక నైన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా శాసనసభకు వెళ్లి ప్రజల సమస్యలను ప్రస్తావించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీడీపి పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయించాలి

**- డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్**



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మద్యం దుకాణంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ విజయ శేఖర్ తెలిపారు. కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి సారా అనాథరైజ్డ్ అవుట్లెట్స్ గురించి వివరించి గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఇక్కడ వినియోగం ఉంటే ఎవరైనా దాని గురించి వివరాలు చెబితే గోప్యంగా ఉంచుతామని నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపడతాము అని ఇందుకోసం అన్ని డిపార్ట్మెంట్స్ వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటాము అని గాంజాయ్ తాగిన అమ్మకాలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఆంధ్ర తమిళనాడు సరిహద్దుల్లో దాడులు నిర్వహిస్తారన్నారు. ప్రక్క రాష్ట్రమైన తమిళనాడు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే దుకాణాలపై లైసెన్స్‌లు రద్దు చేస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటుసార తయారీ విక్రయాలు నిర్వహిస్తుంటే వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. తమకు సమాచారం గోప్యంగా ఉంచి, దాడులు నిర్వహిస్తారన్నారు. గంజాయి ఎవరైనా పంట వేసినట్లు తెలిస్తే ఆ రైతుపై కఠిన చర్యలు తీసుకొని పంట ధ్వంసం చేస్తామన్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ శిరీష దేవి, ఎస్సైలు మోసెస్, శ్రావణ్ తేజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్లి మండపం గంగమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్‌గా కాసరం రమేష్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఏడు గంగమ్మల జాతర పెళ్లి మండపం గంగమ్మ కమిటీ చైర్మన్‌గా కాసరం రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. అనంతరం మర్యాద పూర్వకంగా గంగమ్మ జాతర కమిటీ సభ్యులు శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కలంకారి వస్త్రంతో గంగమ్మ ప్రతిమతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో అద్భుతంగా జరుగుతున్నటువంటి వేడుకల్లో గంగమ్మ జాతర ఒకటి అని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ జాతరకు ప్రత్యేక స్థానం ఉంది అని ఈ జాతర కోసం రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తూ అమ్మవారి కృపకు పాత్రులు అవుతారన్నారు. నూతనంగా ఏర్పడినటువంటి కొత్త కమిటీని సన్మానించారు. కోశాధికారిగా విజయకుమార్. ఉపాధ్యక్షులుగా ధనుష్, కొండిశెట్టి పెంచలయ్య. ప్రధాన కార్యదర్శిగా పాల్వాయి హేమంత్. సూరాగారి పవన్ కుమార్. ప్రచార కార్యదర్శిగా గిరిధర్ సాయి. కార్యదర్శిగా పుంగత్తూరు మల్లీ ఆచారి అశోక్. జెట్టి,తోటపలని. లాలాపేట దొరబాబు ఇత్తడి మహేష్. ఉపకోశాధికారిగా భరత్. మీడియా ఇన్చార్జిగా తన్నీరు శేషవర్ధన్. పిఆర్ఓ రాకేష్. కార్యవర్గ సభ్యులుగా. కటికం మహేష్. మొద్దు రాజేష్. రాజేష్, ప్రసాద్,. కె శివశంకర్. వేలూరు విగ్నేష్, బద్రీనాథ్. జి బాలు ఎన్నుకోవడం జరిగింది.

## గత వైసిపీ ప్రభుత్వంలో జనసేన నాయకులపై అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపారు

**- అమరావతిలో హెూంమంత్రి వంగలపూడి అనితను కలిసి విన్నవించిన వరదయ్యపాలెం జనసేన నాయకులు**

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** రాజధాని అమరావతిలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఛాంబర్ లో పలువురు కూటమి మంత్రులు ఎమ్మెల్యేలను వరదయ్యపాలెం జనసేన నాయకులు దొడ్డి శేఖర్ తడ శ్రీనివాసులు చిట్టిబోయిన జానకిరామ్, శ్రీధర్ కలిసి సందడి చేశారు. గత ప్రభుత్వంలో ప్రజాసమస్యలపై పోరాడినందుకు అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపారనీ హెూమ్ మంత్రి వంగలపూడి అనితకు పిర్యాదు చేశారు. అదే విధంగా జర్నలిస్టులకు ఇంటిస్తలాలు మంజూరు చేయాలని వైద్యశాఖ మంత్రి సత్యనారాయణ, ఎంఎల్సీ జనసేన మీడియా విభాగం కన్వీనర్ హరిప్రసాద్‌లకు వినతిపత్రం సమర్పించారు. స్థానిక జనసేన నాయకుల వినతిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. లిఅదేవిధంగా అసెంబ్లీలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను ఆత్మీయంగా కలిసి అభినందనలు తెలిపారు.

## వృద్ధులు, వికలాంగులకు చలికోట్లు పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం సమాచారం సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు చలి దుస్తులను గురువారం పంపిణీ చేశారు. పట్టణంలో రోడ్ పక్కన ఉన్న వృద్ధులకు వికలాంగులకు, నిరు పేదల పట్ల ఇప్పటికే కుప్పం సమాచారం సొసైటీ సభ్యులు పలుమార్లు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో మరో మారు వృద్ధులకు, వికలాంగులకు చలి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రస్తుతం కుప్పం పట్టణంలో చలి తీవ్రత అధికంగా ఉందని ఈ సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు సుమారు ఇరవై మందికి పంపిణీ చేయగా ఈనెలాఖరు వరకు మరి కొంత మందికి పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రాజువెల్, మతిన్, పటేల్ బాబు, గని, సురేష్ , రవి ,కలీం, లాలు, గురుస్వామి, ఫైరోస్, ఇస్మాయిల్, నూర్, వినోద్, షబ్బీర్, బాబు, అజీమ్, కరీం, అస్గర్, ఏజస్, కృష్ణ ఆచారి, సంతోష్, మన్సూర్, హేమంత్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన వారికి అవకాశం కల్పించండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెనాయుడును ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో నాయకులు కార్యకర్తలు కూటమి విజయానికి ఎనలేని కృషి చేశారని, వారు చేసిన కృషిని సేవలను గుర్తించి నామినేటెడ్ పదవులలో అవకాశం ఇవ్వాలని మంత్రికి తెలియజేశారు.

# ఎందరో కార్యకర్తలను తయారు చేసిన సురేష్ రెడ్డి




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశలో ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా నిరంతరం శ్రమించిన నాయకుడు అంచలం చలుగా రాజకీయంగా ఎదిగిన వ్యక్తి సన్నపురెడ్డి సురేష్ రెడ్డి అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రశంసించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే గురు వారం నెల్లూరు ఆర్టీసీ ప్రాంగణంలో జరిగిన ఆర్టీసీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సన్నపురెడ్డి సురేష్రెడ్డి నాయకత్వంలో పనిచేసిన అనేకమంది కార్య కర్తలు నేడు మంచి నాయకత్వంతో వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నారని, అందులో తాను కూడా ఒక వ్యక్తిని అన్నారు. తెలుగుదేశం జన సేన బీజేపీ కూటమి ప్రభుత్వంలో సురేష్ రెడ్డి ఆర్టీసీ జోనల్ చైర్మన్‌గా నియమితులవడం హర్షిని ఏమన్నారు. నిజానికీ ఆయన సుదీర్ఘ అనుభవానికి రాజకీయంగా ఆయన ఒక మంత్రి గా ఉండాల్సిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడుపుతాడని ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు.

**అందరికీ ఆదర్శం.. సురేష్ రెడ్డి**
**జీ.భరత్ కుమార్ యాదవ్,**

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సన్నపురెడ్డి సురేష్ రెడ్డికి ఆర్టీసీ జోనల్ చైర్మన్‌గా రావడం తమ అందరికీ సంతోషంగా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.భరత్ కుమార్ యాదవ్ అన్నారు. నెల్లూరు జిల్లాలో ఎంతోమంది కార్యకర్తలను తయారు చేసిన ఘనత ఒక్క సురేష్ రెడ్డికే దక్కుతుందని ఆయనతో కలిసి పనిచేసే తాను ఎంతో తెలుసుకున్నానని అందరికీ ఆదర్శంగా ఆయన నాయకత్వం తమకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనేక పోరాటాల్లో ఆయనతో కలిసి పని చేశానని అన్నారు.

**అందులో నేను ఒకడిని**
**రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**సమర్థవంతమైన నాయకుడు సురేష్ రెడ్డి**
**పి.సురేంద్రారెడ్డి సీనియర్ నాయకుడు**

ఏబీవీపీ నుండి బీజేపీ యువమోర్చా బీజేపీ పార్టీల్లో నాలుగు దశాబ్దాల నిరంతర శ్రమ పడిన వ్యక్తి సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మా మిత్రుడు నేడు నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టడం సంతోషదాయకంగా ఉందని భారతీయ సీనియర్ నాయకుడు పి.సురేందర్‌రెడ్డి అన్నారు. సురేష్‌రెడ్డి అనేక ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు మరువలేమని పేర్కొన్నారు. నెల్లూరు ఆర్టీసీ రీజియన్ను తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాడని ఆర్టీసీని అభివృద్ధి బాటలో నడిపించగల సమర్థత ఆయనకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు మహర్దశ

- పోషణ వాటికాస్ కంపోనెంట్ కింద రూ.10వేలు
- కేంద్రం వద్దే ఆకుకూరలు కూరాయలు సాగు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిణి కె.లక్ష్మీదేవి నెల్లూరు రూరల్ పరిధిలో అక్కచెరువుపాడు అంగన్వాడీ కేంద్రం సందర్శించి నెల్లూరు ప్రాజెక్టు పరిధిలోని అంబాపురం సెక్టార్ నందు గల అక్కచెరువుపాడు అంగన్వాడీ కేంద్రం సందర్శించి పోషన్ వాటికాస్ కాంపొనెంట్ క్రింద అంగన్వాడీ కేంద్రాలకు రూ.10వేలు అందించినట్లు తెలిపారు. సొంత భవనం కలిగిన అంగన్వాడీ కేంద్రాల వద్ద పోషన్ వాటికను ప్రయోగాత్మకంగా చేపట్టనున్నట్లు సీడీపీఓ తెలిపారు. మొదట విడతలో భాగంగా నెల్లూరు ప్రాజెక్టు నందు 7అంగన్వాడీ కేంద్రాలను ఎంపిక చేశారని, పోషన్ వాటికలకు ఎంపికైన కేంద్రాలలో నెల్లూరు రూరల్ మండలంలోని అక్కచెరువుపాడు కేంద్రం కూడా ఉన్నట్లు వారు తెలియజేశారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో మునగ, నిమ్మ, బొప్పాయి మొదలగు 8రకాల ఆకుకూరలు, కూరగాయలు చెట్లు పెంచనున్నట్లు తెలిపారు. వీటినే అంగన్వాడీ కేంద్రం నందు వంటకు వినియోగిస్తారని, అంగన్వాడీ కేంద్రం వద్ద చేపట్టే పోషన్ వాటిక ద్వారా పెంచే ఆకుకూరలు, కూరగాయల ద్వారా పిల్లల్లో రక్త హీనత, అనీమియా వంటి వ్యాధులు నివారించడానికి ఎంతో ఉపయోగపడేలా వీటిని తీర్చిదిద్దామన్నారు. నిధుల వినియోగంలో భాగంగా పోషణ వాటికాస్‌లో బాగంగా అందించే 10వేలును మొక్కల పెంపకానికి వాడే నల్లమట్టి, ఎర్రమట్టి కొనుగోలుకు, టబ్‌లు కుండీలు కొనుగోలు తదితర అవసరాలకు వాడుకోవచ్చు. మునగ బొప్పాయి ఉసిరి మొదలగు మొక్కలను అధికారులే అందిస్తారు. పోషణ వాటికాలు సక్రమంగా నిర్వహిస్తే అంగన్వాడీ కేంద్రాలలో వినియోగించే ఆకుకూరలు కూగాయలు మార్కెట్‌లో కొనాల్సిన అవసరం ఉండదు. ఎంతో ఉపయోగం అని తెలియజేశారు. అనంతరం పోషణ వాటికాల ఏర్పాటు ఎంతో ఉపయో గకరంగా ఉంటుంది. అంగన్వాడీ కేంద్రాల వద్దే అవసరమయ్యే కూరగా యల ఆకుకూరల సాగుతో చిన్నారులకు అవసరమయ్యే పోషక పదార్థాలను అందించగలం రసాయనాలు వాడకుండా సహజంగా ఆకుకూరల మొక్కలు పెంచడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవు పోషణ వాటికల ఏర్పాటు అభినందనీయమని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల వద్ద పోషణ వాటికల ఏర్పాటు లో సమీప ప్రజల సహకారం ఎంతో అవసరం మన పిల్లల ఆరోగ్యం కోసమే వీటిని చేపడుతున్నారని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవటంలో బాధ్యత వహించాలి అప్పుడే పోషణ వాటికలను మెరుగ్గా నిర్వహించుకోవచ్చు నెల్లూరు ప్రాజెక్టు నందు మొదటి విడతలో 7 అంగన్వాడీ కేంద్రాలు వద్ద పోషణ వాటికల ఏర్పాటు చేపడుతున్నాం. సొంత భవనాలు కలిగిన మిగిలిన అంగన్వాడీ కేంద్రాల వద్ద మలివిడతలో పోషణ వాటికల ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.స్వరూప, ఐసీడీఎస్ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** శుక్రవారం ఉదయం 10:30 గంటలకు నెల్లూరు వేదయపాలెం పోలీస్ స్టేషన్ నందు వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డిపై, వారి కుటుంబ సభ్యులపై, పార్టీ నాయకులపై సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం కార్యకర్తలు పెడుతున్న అనుచిత పోస్టులపై మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కలిసి వెళ్లి ఫిర్యాదు చేయనున్నారు. కావున ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో 2, 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్లలో 2024-25 విద్యాసంవత్సరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపినట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్లో చాంద్ బీ, హరిప్రియ, పూర్ణిమ, యశశ్రీ, వెంకటనాగలక్ష్మి, భూమికలు ప్రథమ గ్రూప్సింగ్ సింగింగ్ చైతన్యసత్యనే మీరా, నాగజ్యోతి, జీవన రెండో బహుమతి సాధించారన్నారు.. వ్యాసరచన పోటీల్లో నందిని, పోస్టర్ మేకింగ్లో నాగజ్యోతి, చెస్లో పల్లవి తమ ప్రతిభ చూపారన్నారు. ఈ సం దర్భంగా డీన్తోపాటు అధ్యాపకులు గోపికృష్ణ సునీత, రమేష్, రమణ, కమలప్రియ, క్రాంతి, అశోక్, హరీష్, సూర్య, భార్గవిలు విద్యార్థులను అభినందించారు.

## రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

- దేశ నాయకుల విగ్రహాల వద్ద పారిశుధ్య లోపం
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు గ్రామస్తులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం, సైదాపురం పంచాయతీ పరిధిలోని, అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రావు, కూడలి సర్కిల్ వద్ద నిలిచిన నీరు. ప్రస్తుతం కురుసిన వర్షాలకు భారీ గోతులుగా ఏర్పడి రోడ్డుపైనే నిలిచిన వర్షపు నీరు, నిత్యం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే రోగులు ప్రయాణికులు వాహన చోదకులు రోజుల తరబడి ఆర్ అండ్ బి రోడ్డు మీద నిలిచిన వర్షపు నీరు డ్రైనేజీగా మారి కంపు కొడుతుంది నిలిచిన నీరు వల్ల దోమలకు ఆవాసగా మారడంతో దీంతో ఏం రోగాలు వస్తాయోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామంలోని ప్రధాన రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు మురుగు నీటిని తొలగించేలా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలంటూ ప్రయాణికులు, గ్రామస్తులు, కోరుతున్నారు.

## పేదవాడి క్రొత్త ఇంటి కళకు సర్వే

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం క్రొత్తగా ఇళ్ళు మంజూరు చేసేందుకు సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ద్వారా సర్వే నిర్వహిస్తుంది. ఈ విషయం మీద అవగాహన కల్పించేందుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీహరి మాట్లాడుతూ.. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని సొంత ఇళ్ళు లేని వారి వివరాలు యాప్ ద్వారా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సేకరించాలని ఈ సర్వే గురించి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తెలియజేశారు. ఇళ్ళులేని ప్రజలు కూడా వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులుతో సచివాలయ అధికారులతో సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పెంచలయ్య వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

